క్లుప్తంగా

వారసంతను మరోచోట నిర్వహించాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

ముస్తాబాద్: ముస్తాబాద్‌లో ప్రతి ఆదివారం నిర్వహించే వారసంతను ముస్తాబాద్–కామారెడ్డి రోడ్డుపైనే నిర్వహించాలని తహసీల్దార్ సురేశ్‌కు బీఆర్‌ఎస్ నాయకులు ఆదివారం విజ్ఞప్తి చేశారు. మండలకేంద్రంలో పోతుగల్ రహదారిలో వారసంతను నిర్వహించడం ద్వారా ప్రజలు ఇబ్బంది పడుతారన్నారు. సరైన లైటింగ్ సౌకర్యం లేదని, ఈ రూట్‌లో ఆస్పత్రులు ఉన్నాయని పేర్కొన్నారు. పోతుగల్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లడం ఇబ్బంది ఉంటుందన్నారు. ఎప్పటిలాగే ముస్తాబాద్ కొత్త బస్టాండ్ వద్ద వారసంతను నిర్వహించేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సురేందర్‌రావు, పట్టణాధ్యక్షుడు ఎద్దండి నర్సింహారెడ్డి, మాజీ సర్పంచులు సుమతి, నల్ల నర్సయ్య, ఏఎంసీ మాజీ చైర్‌పర్సన్ జానబాయి, జెడ్పీ కోఆప్షన్ మాజీ సభ్యుడు సర్వర్, చెవుల మల్లేశ్, మనోహర్, స్వామి, నవాజ్, నర్సింలు, రాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక



ఎన్నికైన కార్యవర్గ సభ్యులు

కోనరావుపేట: బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు మిర్యాల్‌కార్ బాలాజీ ఆధ్వర్యంలో మండల శాఖ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఆదివారం మండలకేంద్రంలో పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ప్రధాన కార్యదర్శిగా బైరగోని సురేశ్‌గౌడ్, కోశాధికారిగా మైలారం వెంకటేశ్, ఉపాధ్యక్షుడిగా ఎడ్ల సుధాకర్, కార్యవర్గ సభ్యులుగా అన్నవేని రాములు ఎన్నికైనట్లు తెలిపారు.

వేములవాడఅర్బన్: వేములవాడ పట్టణ బీసీ సాధికారిత యువత కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గంగ శ్రీకాంత్, ఉపాధ్యక్షుడిగా పోపోతారం నవీన్, పాతుగంటి వెంకటేశ్, గోగికారి మధు, ప్రధానకార్యదర్శిగా ఇన్నారపు సాగర్, అధికార ప్రతినిధిగా నిమ్మగడ్డ శ్రీనివాస్, ప్రచారకార్యదర్శిగా గంగిపెల్లి చిరంజీవి, కార్యనిర్వాహక కార్యదర్శిగా మహేశ్, కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు.

క్రికెట్ పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం



బహుమతులు అందజేస్తున్న నాయకులు

వీర్నపల్లి: మండలకేంద్రంలో నిర్వహించిన మండలస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా వీర్నపల్లి కింగ్స్ 11 మొదట ప్రైజ్, వీర్నపలి ఫ్రీడమ్ ద్వితీయ స్థానంలో నిలిచారు. వీరికి మాజీ జెడ్పీటీసీ గుగులోత్ కళావతి, సీనియర్ క్రీడాకారులు వీటూరి సతీశ్, మాజీ సర్పంచ్ పాటి దినాకర్, మాజీ ఎంపీటీసీ మల్లారపు అరుణ్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జోగుల కాంతయ్య, ఎస్సై ఎల్లా గౌడ్ బహుమతులు అందజేశారు. మండల ప్రతినిధులు,

క్రీడాకారులను ప్రోత్సహించాలి



వీర్నపల్లి: మండలంలోని శాంతినగర్ గ్రామానికి చెందిన గైక్వాడ్ పావని పటేల్ ఇటీవల కబడ్డీలో జాతీయస్థాయిలో రాణించగా ఆదివారం గణతంత్ర దినోత్సవం వేడుకల్లో ఏఎంసీ డైరెక్టర్ బానోత్ కల్పన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. క్రీడాకారులను ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోత్ రాజు నాయక్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు భూక్య ప్రకాశ్, బీజేపీ మండల అధ్యక్షుడు మాలోతు లక్పతి నాయక్, తిరుపతి, మల్లేశం, భూక్య చంద్రం, భూక్య రాజు, కంతం రవి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి సహకరించండి

రుద్రంగి: మండలంలో రాజకీయ గొడవలు తారాస్థాయికి చేరుతున్నాయనే ఆరోపణలున్నాయి. ఆదివారం సామాజిక మాధ్యమంలో ఓ మండలస్థాయి మాజీ ప్రజాప్రతినిధిని ఉద్దేశించి మరో పార్టీ రాజకీయ నాయకుడు ఒకరు పోస్టుచేయగా చిలికిచిలికి గాలివానలా మారింది. గతంలోనూ సోషల్ మీడియా పోస్టులపై స్పందించిన అదే వ్యక్తి బూతు పురాణం మొదలు పెట్టడంతో కొందరు పోలీస్‌స్టేషన్‌లో కేసు పెట్టేవరకు వెళ్లింది. మళ్లీ ఇప్పుడు బెదిరించగా.. గ్రామాభివృద్ధికి సహకరించాలి కానీ ఇవేం గొడవలని ప్రజలు చర్చించుకుంటున్నారు.

ఘనంగా గణతంత్ర వేడుకలు

వేములవాడ/ వేములవాడ అర్బన్/గంభీరావుపేట/ వేమలవాడ రూరల్/కోనరావుపేట/బోయినపల్లి/ఇల్లంతకుంట/ముస్తాబాద్/ఎల్లారెడ్డిపేట/రుద్రంగి/ చందుర్తి/తంగళ్లపల్లి: జిల్లావ్యాప్తంగా గణతంత్ర వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మున్సిపాలిటీలు, మండలకేంద్రాలు, గ్రామాల్లో వేడుకలను నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాలు, పార్టీ కార్యాలయాలు, కూడళ్లలో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు జాతీయ జెండా ఎగురవేసి వందనం చేశారు. రాజన్న ఆలయంలో ఈవో కొప్పుల వినోద్‌రెడ్డి, ఆర్డీవో కార్యాలయంలో రాజేశ్వర్, డీఎస్పీ కార్యాలయంలో ఏఎస్పీ శేషాద్రినిరెడ్డి, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ అన్వేష్, టౌన్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ వీరప్రసాద్ జెండా ఎగురవేశారు. చిన్నారులు సాంస్కృతిక ప్రదర్శనలు, మహనీయుల వేషధారణలో అలరించారు.



ముస్తాబాద్: విద్యార్థినుల నృత్యాలు



వేములవాడ అర్బన్: జెండా ఎగురవేస్తున్న ఎంపీడీవో రాజీవ్ మల్హోత్ర



వేములవాడ : పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న జడ్జి లక్ష్మణాచారి



చందుర్తిలో జెండావందనం చేస్తున్న విప్ ఆది శ్రీనివాస్, తదితరులు



ఎల్లారెడ్డిపేట పోలీస్‌స్టేషన్‌లో జెండా ఎగురవేస్తున్న సీఐ శ్రీనివాస్ గౌడ్



వేములవాడ : వివిధ వేషధారణల్లో చిన్నారులు



ముస్తాబాద్: జెండా ఎగురవేస్తున్న బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సురేందర్‌రావు



తంగళ్లపల్లి : జెండావందనం చేస్తున్న ఎంపీడీవో లక్ష్మీ నారాయణ, అధికారులు



వేములవాడ రూరల్ : జెండావందనం చేస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు



బోయినపల్లి: తహసీల్దార్ కార్యాలయంలో రిపబ్లిక్ డే వేడుకల్లో పాల్గొన్న అధికారులు, నాయకులు



సిరిసిల్లలో జరిగిన వేడుకల్లో చిన్నారులు



రుద్రంగి: మార్కెట్ యార్డులో ..



కోనరావుపేట: జెండావందనం చేస్తున్న తహసీల్దార్, అధికారులు



చందుర్తి: సెస్ కార్యాలయంలో..



వేములవాడ అర్బన్: ర్యాలీ తీస్తున్న విద్యార్థులు



ఎల్లారెడ్డిపేట: వివిధ వేషధారణలో చిన్నారులు



గంభీరావుపేట: జెండా ఆవిష్కరిస్తున్న ఏఎంసీ చైర్‌పర్సన్ విజయ



రుద్రంగి సెస్ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం



దేశ నాయకుల వేషధారణలో చిన్నారులు



తంగళ్లపల్లి : గండిలచ్చపేట గ్రామంలో..

బీజేపీ, బీఆర్‌ఎస్ ఒకటే



మాట్లాడుతున్న కేకే మహేందర్ రెడ్డి

- బండి సంజయ్ వ్యాఖ్యలు హాస్యాస్పదం
- కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి

సిరిసిల్లటౌన్: నిరుపేదల సంక్షేమాన్ని విస్మరించడంలో బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలు దొందూ..దొందుగానే వ్యవహరిస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలో ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్లపై ఇందిరాగాంధీ బొమ్మ వేస్తే, రేషన్ కార్డులపై మోడీ ఫొటో పెట్టకపోతే డబ్బులు ఇవ్వమని బండి సంజయ్ అనడం హాస్యాస్పదమన్నారు. నిజానికి బండి సంజయ్ అంటే తనకు అపారమైన గౌరవమని, ఆయన రాజకీయ నేపథ్యం లేని కుటుంబం నుంచి పోరాట స్ఫూర్తితో ఎదిగిన వ్యక్తి అన్నారు. కానీ రాజ్యాంగానికి అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం నడుచుకోవాలన్న విషయాన్ని గ్రహించకపోవడం శోచనీయమన్నారు. గత ప్రభుత్వ హయంలో రేషన్ కార్డు ఇవ్వపోతే అడగలేదని, కేటీఆర్‌ను గెలిపించడానికి స్థానికేతరులను పోటీలో పెట్టాడన్న ఆరోపణలు బండి వ్యాఖ్యలతో నిజమే అనిపిస్తున్నాయన్నారు. రావాల్సిన వాటా మాత్రమే కేంద్రం తెలంగాణకు వివిధ పథకాల ప్రకారం అందిస్తుందన్నారు. బీఆర్‌ఎస్ పార్టీకి బీజేపీ బి టీంగా పనిచేస్తుందని ఆరోపించారు. ఆరెండు పార్టీలు తెలంగాణను రాజకీయ లబ్ధి కోసం వాడుకుంటున్నారన్నారు. పార్టీలు ఏవైనా ప్రాంత అభివృద్ధికి సహకరించాలిన్న అవసరం బండి సంజయ్‌పై ఉందన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాశ్, ఏఎంసీ చైర్మన్ వెల్ముల స్వరూపరెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కాముని వనిత, సీనియర్ నాయకులు గడ్డం నర్సయ్య, జాలుగం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

సన్మానం



సిరిసిల్లటౌన్: జిల్లా కేంద్రంలోని 3వ వార్డులో గీతానగర్– విద్యానగర్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా – చక్రపాణి దంపతులకు ఆదివారం సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దూస భూమయ్య, శివసాయి బాబా దేవాలయం మాజీ అధ్యక్షుడు మామిడాల కృష్ణ, మాజీ మున్సిపల్ చైర్మన్ సామల పావని దేవదాసు, వార్డు పెద్దలు బోల్లి రామ్మోహన్, వంకాయల కార్తీక్, గీత నగర్ విద్యానగర్ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కట్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


బోరు మోటార్ ప్రారంభం

వీర్నపల్లి: మండలంలోని గర్జనపల్లి గ్రామపంచాయతీలో తాగునీటి కోసం ఇబ్బంది పడుతుండగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ దృష్టికి దేవేందర్ రెడ్డి తీసుకెళ్లారు. దీంతో రూ.2లక్షల అందింగా బోరు మోటర్‌ను ఆదివారం ప్రారంభించారు.దీంతో కేంద్రం బండి సంజయ్‌కు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ చాటిన విద్యార్థులకు పతకాలు అందజేత

ముస్తాబాద్: ముస్తాబాద్ జెడ్పీ ఉన్నత బాలికలు, బాలుర పాఠశాలల్లో పదో తరగతిలో ప్రతిభ చాటిన విద్యార్థులకు డాక్టర్ ఆదిమలన్‌బాబ, చిగురు వెంకన్న ఆదివారం వెండి పతకాలను ఆదివారం అందజేశారు. ప్రతి సంవత్సరం పదో తరగతిలో ప్రతిభ చాటుతున్న విద్యార్థులకు సైంటిస్టు ఆదిమలన్‌బాబ తండ్రి చిగురు లక్ష్మణ్ జ్ఞాపకార్థం అందజేస్తున్నారు. గూడెం, కొండాపూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలల్లోనూ పతకాలు అందిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి, పట్టణాధ్యక్షుడు గజ్జెల రాజు, రంజానీ నరేశ్, సర్వర్, నర్సింహారెడ్డి, మహేందర్‌రెడ్డి తదితరులున్నారు.

వేములవాడ సమాచారం



వేములవాడ రాజన్న సన్నిధిలో ఆదివారం భక్తుల రద్దీ కొనసాగింది. సాయంత్రం 5 గంటల వరకు వసతి గదుల సమాచారం.

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	0	1,680
భీమేశ్వర సదన్ ఏసీ	0	1,344
భీమేశ్వర సదన్ సూట్స్	0	1,680
భీమేశ్వర గెస్ట్‌హౌస్	0	2,800
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	0	1,008
నందీశ్వర నాన్‌ఏసీ	0	560
నందీశ్వర సూట్స్	03	2,800
లక్ష్మీగణపతి కాంప్లెక్స్	01	448
పార్వతీపురం స్పెషల్	02	672
పార్వతీపురం సాధారణ	01	336

– వేములవాడ



ముస్తాబాద్: మండలంలోని పోతుగల్ గ్రామ పంచాయతీ కార్యాలయం పక్కనే ఇంటి ముందు ఇలా మురుగుకాలువలో నీరు నిలిచింది. నాలుగు గృహాల కోసం నిర్మించిన మురుగు కాల్వలోని నీరు బయటకు వెళ్లడం లేదు. మురుగు ఇళ్ల ముందే ఇలా నిలిచి ఉండడంతో దోమలు విజృంభిస్తూ దుర్గంధం వెదజల్లుతోందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ కార్యాలయం నుంచి పశు వైద్యశాల వరకు మురుగు కాలువ నిర్మించాలని కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి : ఆఫర్
పోతుగల్ పంచాయతీ కార్యదర్శి సెల్ నంబర్: 9652409779

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

క్షీరాభిషేకం

కోనరావుపేట: మండలకేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. మండల కన్వీనర్ కొమ్ము రాజశేఖర్ మాట్లాడారు. జిల్లా కన్వీనర్ భిక్షపతి, నాయకులు సుధాకర్, దిలీప్, శంకర్, లక్ష్మణ్, స్వామి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.